# జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు అధ్యక్షతన..

# ఘనంగా ప్రారంభమైన ప్రశిక్షణ శిబిరం.













**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 24:**

నంద్యాల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ శిబిరం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు తరలివచ్చి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. సభా ప్రాంగణం మొత్తం పార్టీ జెండాలు, బ్యానర్లు, నినాదాలతో కళకళలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించింది.జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు అధ్యక్షతన, జిల్లా ప్రభారీ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, సీనియర్ నాయకులు, జిల్లా మరియు మండల పదాధికారులు, క్రియాశీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో సంస్థాగత విస్తరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, సోషల్ మీడియా వినియోగం, ప్రజలతో మమేకం అయ్యే విధానాలపై ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ తరఫున పార్థసారథి ఎమ్మెల్యే, చంద్రమౌళి, సంధిరెడ్డి శ్రీనివాస్, ఖాదరాబాద్ బ్రహ్మంజీ, అంకాల్ రెడ్డి, మెడ మురళి, కశెట్టి కృష్ణమూర్తి, ఇంటి ఆదినారాయణ, బిజ్జం సుబ్బారెడ్డి, బెక్కం నాగేశ్వర రెడ్డి, కశెట్టి చంద్రశేఖర్, రవీంద్ర కుమార్, స్వాతి, మనుప్రియ రెడ్డి, నిమ్మకాయల సుధాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశనం చేశారు. నాయకులు మాట్లాడుతూ బీజేపీ దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.శిక్షణా తరగతుల్లో పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి కమిటీల బలోపేతం, సోషల్ మీడియా ప్రభావం, ప్రజా సమస్యలపై స్పందించే తీరు, యువతను ఆకర్షించే కార్యక్రమాలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సీనియర్ నాయకులు సమగ్రంగా అవగాహన కల్పించారు.కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని నాయకుల సూచనలను శ్రద్ధగా విన్నారు. జిల్లా వ్యాప్తంగా బీజేపీ మరింత బలపడేలా కృషి చేస్తామని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ మోర్చా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



